# ఆదేశిక సూత్రాలు

సామాజిక, ఆర్థిక రంగాల్లో ప్రజాస్వామ్యాన్ని సాధించకపోతే ఎంతో కష్టపడి సాధించుకున్న రాజకీయ ప్రజాస్వామ్యం విలువ లేకుండా పోతుందని డా.బి.ఆర్.అంబేడ్కర్ పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు వ్యక్తి స్వేచ్ఛ, రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి ఉద్దేశిస్తే, ఆదేశిక సూత్రాలు ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడానికి ఉద్దేశించినవి.

## ఆదేశిక సూత్రాల మూలాలు

క్రీ.శ.18వ శతాబ్దంలో స్కాండినేవియన్ దేశాల్లో సామ్యవాద తరహా ఆర్థిక వ్యవస్థ అమల్లో ఉండేది. స్పెయిన్ రాజ్యాంగంలో "**Directive Principles of Social Policy**" అనే పేరుతో మొదటిసారిగా ఆదేశిక సూత్రాలను చేర్చారు. **1935 భారత ప్రభుత్వ చట్టంలో** ఆదేశిక సూత్రాలను "**Instruments of Instructions**" పేరుతో పొందుపరిచారు. 1937లో స్పెయిన్ నుంచి ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ గ్రహించింది. మన రాజ్యాంగ నిర్మాతలు ఐర్లాండ్ నుంచి ఆదేశిక సూత్రాలను గ్రహించారు.

సర్ తేజ్‌బహదూర్ సప్రూ నాయకత్వంలోని బృందం 1945లో చేసిన తీర్మానాల ఆధారంగా మన రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. సంక్షేమ రాజ్య స్థాపనలో నిమగ్నమైన మనదేశంలో నిర్దేశిక నియమాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కరదీపికలుగా పనిచేస్తాయని ఎం.సి.సెతల్వాడ్ పేర్కొన్నారు.

భారత రాజ్యాంగాన్ని ఒక సామాజిక పత్రంగా గ్రాన్‌విల్ ఆస్టిన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశికలో దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయాలని నిర్దేశించారు.


SmartPrep

## ఆదేశిక సూత్రాల లక్షణాలు

- వీటికి న్యాయస్థానాల న్యాయ సంరక్షణ లేదు. ఇవి స్వయంగా అమల్లోకి రావు.
- ఇవి కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలకు మార్గదర్శకాలు.
- మన దేశంలో ఆర్థిక సమానత్వాన్ని సాధించి, సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించి, సంక్షేమ రాజ్యాన్ని సాధించడం వీటి లక్ష్యం.
- ప్రవేశికలోని ఆశయాలకు ఆచరణ రూపాన్నిస్తాయి.
- ప్రాథమిక హక్కులకు పోషకులుగా ఉండి, వాటిలోని వెలితిని పూరిస్తాయి.
- శాసనసభకు, కార్యనిర్వాహక శాఖకు స్నేహితుడిగా వ్యవహరిస్తాయి.
- సమగ్ర ఆర్థిక, సామాజిక, రాజకీయ, ప్రజాస్వామ్య సమాజ ఏర్పాటుకు దోహదం చేస్తాయి.

## రాజ్యాంగంలో వివరణ

ఆదేశిక సూత్రాలను మన రాజ్యాంగంలోని 4వ భాగంలో ఆర్టికల్స్ 36 నుంచి 51 వరకు వివరించారు.

ఆదేశిక సూత్రాలను 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

1. **సామ్యవాద/ శ్రేయోవాద నియమాలు**: ఆర్టికల్స్ 38, 39, 41, 42, 53
2. **గాంధేయ నియమాలు:** ఆర్టికల్స్ 40, 46, 47, 48, 49
3. **ఉదారవాద నియమాలు:** ఆర్టికల్స్ 44, 45, 50, 51

SmartPrep

**ఆర్టికల్ 36**

¤ ఇది ఆర్టికల్ 12లో పేర్కొన్న రాజ్యం నిర్వచనాన్ని తెలియజేస్తుంది.

¤ రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమల్లో భాగస్వాములయ్యే కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలతో పాటు ఇతర అధికార సంస్థలన్నీ రాజ్య నిర్వచనంలో అంతర్భాగమేనని పేర్కొంటుంది.

**ఆర్టికల్ 37**

¤ ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ లేకపోవడం వల్ల ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించడానికి వీల్లేదు. ఆదేశిక సూత్రాల అమలు కోసం ఉన్నత న్యాయస్థానాలు కూడా ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసే వీల్లేదు.

## సామ్యవాద నియమాలు (Socialistic Principles)

¤ 'నేను సామ్యవాదిని, గణతంత్రవాదిని, రాళ్లల్లో రప్పల్లో నాకు నమ్మకం లేదు. ఆధునిక పరిశ్రమలు సృష్టిస్తున్న రోజుల్లో కూడా నాకు నమ్మకం లేదు' అని భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

**ఆర్టికల్ 38**

¤ ప్రభుత్వాలు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి.

**ఆర్టికల్ 38(A)**

¤ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలి. రాజ్యం స్థాపించే సంస్థలు, వ్యవస్థ ప్రజలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సమకూర్చే విధంగా ఉండాలి.

SmartPrep

**ఆర్టికల్ 38(B)**

¤ వ్యక్తుల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించడానికి, హోదాలోని అసమానతలను నిర్మూలించడానికి రాజ్యం కృషి చేయాలి. విభిన్న ప్రాంతాల్లో, విభిన్న ఆర్థిక పరిస్థితుల్లో పనిచేస్తున్న వారి మధ్య అసమానతలను తగ్గించాలి.

**ఆర్టికల్ 39**

¤ జాతీయ సంపదను వికేంద్రీకరించాలి. దేశసంపద, సహజవనరులను దేశ ప్రజలందరి సమష్టి ప్రయోజనం కోసం వినియోగించేందుకు కృషి చేయాలి.

**ఆర్టికల్ 39(A)**

¤ పౌరులందరికీ స్త్రీ, పురుష బేధం లేకుండా సమానంగా జీవన సదుపాయాలు కల్పించాలి.

¤ ప్రజలకు ఉచిత న్యాయ సేవా సహాయాన్ని అందించాలి.

**ఆర్టికల్ 39(B)**

¤ దేశంలోని వనరులు, వాటి పంపిణీ, యాజమాన్యం సమాజ అభివృద్ధికి దోహదపడేలా నిర్వహించాలి.

**ఆర్టికల్ 39(C)**

¤ సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడాలి.

**ఆర్టికల్ 39(D)**

¤ స్త్రీ, పురుషుల సమాన పనికి, సమాన వేతనం కల్పించాలి.

SmartPrep

**ఆర్టికల్ 39(E)**

¤ కార్మికులు, స్త్రీలు, పురుషులకు వారి శారీరక దారుఢ్యానికి మించి పనులు అప్పగించరాదు.

**ఆర్టికల్ 39(F)**

¤ బాలలు స్వేచ్ఛాయుత, గౌరవప్రదమైన వాతావరణంలో వికాసం చెందడానికి అవసరమైన సదుపాయాలను కల్పించాలి. వారు ఎలాంటి పీడనానికి గురి కాకుండా చర్యలు చేపట్టాలి.

**ఆర్టికల్ 41**

¤ వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులకు జీవనభృతిని కల్పించాలి. పనిహక్కును గుర్తించాలి.

**ఆర్టికల్ 42**

¤ మాతా, శిశు సంక్షేమం కోసం కృషి చేయాలి. హేతుబద్ధమైన పనిగంటలను, పనిచేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు తోడ్పడాలి. ప్రసూతి సౌకర్యాలు కల్పించాలి.

**ఆర్టికల్ 43**

¤ వ్యక్తి, సహకార ప్రాతిపదికలపై చిన్న తరహా కుటీర పరిశ్రమలను నెలకొల్పాలి. కార్మికుల మానసిక, శారీరక వికాసానికి కృషి చేయాలి.

## గాంధేయ నియమాలు (Gandhian Principles)

గాంధీజీ తన జీవితకాలంలో అనుసరించిన సూత్రాలు, సిద్ధాంతాలను ఆధారం చేసుకుని శ్రీమన్నారాయణ్ అగర్వాల్ రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టిన గాంధీజీ ప్రణాళికలోని సూత్రాలే నిర్దేశిక నియమాలు. ఇవి గాంధీజీ కలలుగన్న రామరాజ్య స్థాపనకు, ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు తోడ్పడతాయి.

SmartPrep

**ఆర్టికల్ 40**

¤ గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక స్వపరిపాలనను మెరుగుపరచి, ప్రజలను పాలనా వ్యవస్థలో భాగస్వాములను చేయడం.

**ఆర్టికల్ 46**

¤ విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక వసతులు కల్పించాలి. ఈ వర్గాల వారిని సాంఘిక దోపిడీ నుంచి రక్షించాలి.

**ఆర్టికల్ 47**

¤ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేసే మద్యపానాన్ని, మత్తు పానీయాలను నిషేధించాలి. పౌష్టికాహారంలో ప్రజారోగ్య స్థాయిని పెంపొందించాలి.

**ఆర్టికల్ 48**

¤ వ్యవసాయం, పాడి పరిశ్రమలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తిని సాధించడం.

¤ పశువులు, గోవుల వధను నిషేధించడం.

**ఆర్టికల్ 48(A)**

¤ పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకం కోసం కృషి చేయాలి.

**ఆర్టికల్ 49**

¤ భారతీయుల ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వానికి చిహ్నంగా నిలిచే పురాతన కట్టడాలు, శిల్పసంపదను సంరక్షించడం.

SmartPrep

For more information log on to http://SmartPrep.in

¤ పార్లమెంటు ఒక చట్టం ద్వారా చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రదేశాలు, పురావస్తు వస్తువులను; స్థిర, చర, వస్తు సంపదను గుర్తించి వాటిని పరిరక్షించాల్సి ఉంటుంది.

## ఉదార వాద నియమాలు (Liberal Priniciples)

### ఆర్టికల్ 44

¤ దేశంలో నివసించే పౌరులందరికీ (హిందూ, ముస్లిం, క్రైస్తవ, ....) ఒకేరకమైన ఉమ్మడి పౌరస్మృతిని (Common Civil Code) రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేయాలి. మనదేశంలో కామన్ సివిల్ కోడ్ ఉన్న ఒకే ఒక రాష్ట్రం - గోవా.

### ఆర్టికల్ 45

¤ 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి. అయితే 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002 ద్వారా ప్రాథమిక హక్కుల్లో ఆర్టికల్ 21(A) లో ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరికీ కల్పించారు. దానివల్ల ఆర్టికల్ 45లో ప్రస్తుతం ఆరేళ్ల లోపు బాలబాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పూర్వప్రాథమిక విద్యావసతులను కల్పించడానికి రాజ్యం కృషి చేయాలని నిర్దేశించడమైంది.

### ఆర్టికల్ 50

¤ న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించేందుకు కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేయాలి.

### ఆర్టికల్ 51

¤ ప్రపంచ దేశాలతో స్నేహ, సహాయ, సహకార సంబంధాలను మనదేశం నెలకొల్పడంతోపాటు

ప్రతి భారతీయుడు ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలి.

## రాజ్యాంగంలోని ఇతర భాగాల్లో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు

### 16వ భాగంలో ఆర్టికల్ 335

¤ ప్రభుత్వం కల్పించే అవకాశాల్లో ఏ వర్గానికైనా సరైన ప్రాతినిధ్యం లభించలేదని భావించినప్పుడు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టవచ్చు. అయితే తీసుకునే చర్యల వల్ల సాధారణ పాలనా సామర్థ్యం దెబ్బతినకుండా ఉండాలి.

### 17వ భాగంలో, ఆర్టికల్ 350(A)

¤ మాతృభాషలో విద్యాబోధనకు కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలను జారీ చేయవచ్చు.

### 17వ భాగంలో, ఆర్టికల్ 351

¤ హిందీని జాతీయ భాషగా అభివృద్ధి పరచడానికి కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయవచ్చు.

## ఆదేశ సూత్రాల జాబితాలో చేర్చిన అదనపు అంశాలు

### ఆర్టికల్ 39(F)

¤ ఈ ఆర్టికల్‌ను 42వ సవరణ ద్వారా 1976లో చేర్చారు.

¤ బాలల అభివృద్ధికి తగిన అవకాశాలు, సౌకర్యాలను ఆరోగ్యకరమైన రీతిలో కల్పించడం. బాల్యం, యవ్వనం దోపిడీకి గురికాకుండా నైతికతను పెంపొందించడం.

---

### ఆర్టికల్ 39(A)

¤ ఈ ఆర్టికల్‌ను 42వ సవరణ ద్వారా 1976లో రాజ్యాంగంలో చేర్చారు.

¤ పేదలు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలి. 1987లో జాతీయ న్యాయసేవల అథారిటీని ఏర్పాటు చేయాలి.

**ఆర్టికల్ 43(A)**

¤ దీన్ని 42వ సవరణ ద్వారా 1976లో చేర్చారు.

¤ ఈ ఆర్టికల్ ప్రకారం పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి.

**ఆర్టికల్ 48(A)**

¤ దీన్ని 42వ సవరణ ద్వారా 1976లో చేర్చారు.

¤ ఈ ఆర్టికల్ ప్రకారం పర్యావరణం, అడవులు, వన్యమృగాల సంరక్షణకు కృషి చేయాలి.

**ఆర్టికల్ 38(2)**

¤ ఈ ఆర్టికల్‌ను 44వ సవరణ ద్వారా 1978లో చేర్చారు.

¤ దీని ప్రకారం ఆదాయాలు, అవకాశాలు, స్థాయిలు, సౌకర్యాల్లో అసమానతలు తగ్గించడం.

---

**ఆర్టికల్ 43(B):**

¤ దీన్ని 97వ సవరణ ద్వారా 2011లో చేర్చారు.

¤ ఈ ఆర్టికల్ ప్రకారం ప్రభుత్వం సహకార సంఘాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడానికి, వాటికి స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి, ప్రజాస్వామ్య నియంత్రణను, వృత్తిపరమైన నిర్వహణను పెంపొందించడానికి కృషి చేయాలి.

---

SmartPrep.in



SmartPrep

## ఆదేశ సూత్రాల అమలు

¤ మనదేశంలో జాతీయసంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా, ఏకస్వామ్య నిరోధక చట్టాలను ఏర్పాటు చేశారు.

¤ భూ సంస్కరణల అమలు ద్వారా మిగులు భూములను పేదలకు పంచారు.

¤ 1969లో 14 బ్యాంకులను, 1980లో 6 బ్యాంకులను ఇందిరాగాంధీ ప్రభుత్వం జాతీయం చేసింది.

¤ 1970లో స్వదేశీ సంస్థానాధీనులకు ఇచ్చే రాజాభరణాలను రద్దుచేశారు.

¤ 1956లో L.I.C. ని జాతీయం చేశారు.

¤ 1976లో సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాల చట్టం ప్రవేశపెట్టారు.

¤ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి 1987లో "Legal Services Authority" ని స్థాపించారు.

¤ 1959లో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.

¤ 1982లో మహిళల స్వయం సమృద్ధి కోసం DWCRA పథకాన్ని ప్రారంభించారు.

¤ 1987లో 'ఆపరేషన్ బ్లాక్ బోర్డ్', 2002లో 'సర్వశిక్షా అభియాన్' కార్యక్రమాల ద్వారా ప్రాథమిక విద్యావ్యాప్తికి చట్టాలు చేశారు.

¤ 1988లో నిరక్షరాస్యులైన వయోజనులకు అక్షరాస్యతను అందించే లక్ష్యంతో "National Literacy Mission" ను ప్రారంభించారు.

¤ 1986లో నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రారంభించారు.

¤ 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు, 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ద్వారా పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రతను కల్పించారు.

¤ 2006లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించారు.

¤ 1973లో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టాల్లో మార్పులు చేశారు.



SmartPrep

¤ 1986లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ముస్లిం మహిళల వివాహం, విడాకులు, హక్కుల చట్టాన్ని ప్రవేశపెట్టింది.

¤ పశ్చిమ బంగా, హరియాణ రాష్ట్రాల్లో నిరుద్యోగులకు జీవనోపాధి నిమిత్తం నిరుద్యోగ భృతిని కల్పిస్తున్నారు.

**ఆదేశిక సూత్రాల అమలు - ప్రభుత్వ చట్టాలు**

¤ సంపదపై పన్ను - 1957

¤ బహుమతులపై పన్ను - 1958

¤ జాతీయ పురాతన కట్టడాల సంరక్షణ చట్టం - 1958

¤ ఆదాయపు పన్ను చట్టం - 1961

¤ ప్రసూతి సెలవుల చట్టం - 1961

¤ వరకట్న నిషేధ చట్టం - 1961

¤ MRTP చట్టం - 1969

¤ వృద్ధాప్య పెన్షన్ చట్టం - 1995

¤ వృద్ధుల సంరక్షణ చట్టం - 2007

¤ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2009

**ఆదేశిక సూత్రాలపై ప్రముఖుల వ్యాఖ్యానాలు**

"నిర్దేశిక నియమాలు రాజ్యాంగ లక్ష్యాలు" - ఆశయాల మేనిఫెస్టో - కె.సి.వేర్

"నిర్దేశిక నియమాలు శ్రేయోరాజ్య స్థాపనలో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కరదీపికలుగా పనిచేస్తాయి" - ఎం.సి. సెతల్వాడ్

"నిర్దేశిక నియమాలు మనదేశంలో ఆర్థిక ప్రజాస్వామ్యం స్థాపించడానికి ఉద్దేశించిన సూత్రాలు" - డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్

"వీటికి న్యాయ సంరక్షణ లేనప్పటికీ, ప్రజల సమ్మతి, సామాజిక మద్దతు ఉన్నందున, ప్రభుత్వాలు వీటిని విస్మరించడానికి అవకాశం లేదు" - అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

"నిర్దేశిక నియమాలు నైతిక ప్రవచనాలు. అధికారులు, ప్రభుత్వం వీటిని గౌరవించాలి" - బి.ఎన్.రావు

"నిర్దేశిక నియమాలు ఎంతో వైవిధ్యభరితమైన అంశాలతో కూడిన చెత్తబుట్ట లాంటివి" - టి.టి.కృష్ణమాచారి

"నిర్దేశిక నియమాల అమలు అనేది ప్రభుత్వాల చిత్తశుద్ధిపైన ఆధారపడి ఉంటుంది" - డి.డి. బసు

"ఆదేశిక సూత్రాలు బ్యాంకులు తమ వద్ద ఉండే డబ్బు సౌకర్యాన్ని అనుసరించి, ఇచ్చే చెక్కు లాంటివి" - కె.టి. షా

"నిర్దేశిక నియమాలు నూతన సంవత్సర తీర్మానాలు, అవి ఆరోజే ఉల్లంఘింపబడినవి" - నసీరుద్దీన్ మహ్మద్

"నిర్దేశిక నియమాలను సంపూర్ణంగా అమలు చేస్తే భారతదేశం భూతల స్వర్గం అవుతుంది" - ఎం.సి. చాగ్లా

---

**ఆదేశిక సూత్రాలు - సుప్రీంకోర్టు తీర్పులు**

అబూకబూర్ భాయ్ Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు:

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, తమిళనాడు రాష్ట్రంలో రవాణా సదుపాయాలను జాతీయం చేస్తూ, రాష్ట్రప్రభుత్వం చేసిన చట్టం రాజ్యాంగబద్ధమేనని పేర్కొంది.

బలార్షా Vs స్టేట్ ఆఫ్ బాంబే:

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, బాంబే రాష్ట్ర ప్రభుత్వం మద్యపానాన్ని నిషేధిస్తూ చేసిన చట్టాన్ని సమర్థించింది.

మహర్షి అవధేష్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు: (1994)

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, "Common Civil Code"ను అమలుపరచాలని కేంద్రప్రభుత్వానికి 'మాండమస్'ను జారీచేయడం సాధ్యంకాదని పేర్కొంది.

సరళాముద్గల్ కేసు: (1995)

¤ ఈ కేసులో Common Civil Codeను తీసుకురావాలని సుప్రీంకోర్టు కేంద్రప్రభుత్వానికి సూచించింది. ఈ తీర్పును "Obit Dicta"గా అంటే కేవలం సలహాపూర్వకమైందిగా ధర్మాసనం పేర్కొంది.

నూర్‌సభా ఖాతూన్ Vs మహ్మద్ ఖాసిం కేసు:

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, ముస్లిం మతానికి చెందిన భార్యాభర్తలు విడాకులు తీసుకున్నపుడు భార్య తిరిగి వివాహం చేసుకునేంతవరకు ఆమె పోషణాభారం భర్తే భరించాలని తీర్పునిచ్చింది.

పన్నవలాల్ భన్సీలాల్ పాటిల్ Vs స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసు:

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, భారతదేశంలో 'Common Civil Code'ను అన్నివర్గాల ఆమోదంతో మాత్రమే ప్రవేశపెట్టాలని, అలాకాకుండా బలవంతంగా Common Civil Codeను ఏర్పాటుచేస్తే దేశసమగ్రత దెబ్బతింటుందని పేర్కొంది.

---

కామేశ్వరీసింగ్ Vs స్టేట్ ఆఫ్ బీహార్ కేసు, బేలాబెనర్జీ Vs స్టేట్ ఆఫ్ బెంగాల్ కేసు:

¤ ఈ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ వ్యక్తుల ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నపుడు చెల్లించే నష్టపరిహారం న్యాయబద్ధంగా ఉండాలని పేర్కొంది. ఈ తీర్పును అధిగమించడానికి కేంద్రప్రభుత్వం 4వ రాజ్యాంగ సవరణను చేసి, నష్టపరిహారం విషయంలో ప్రభుత్వాలు చట్టబద్ధంగా నిర్ణయించిన అంశానికి న్యాయసంరక్షణ కల్పిస్తూ 9వ షెడ్యూల్‌లో చేర్చింది.

ఎం. నాగరాజు Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు:

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడాన్ని, దీనికోసం 1995లో 77వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చిన ఆర్టికల్, 16(4)(A) సమర్థనీయమేనని పేర్కొంది.

అశోక్‌కుమార్ ఠాకూర్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు:

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ 93వ రాజ్యాంగ సవరణ ద్వారా OBCలకు విద్యాసంస్థల్లో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించడాన్ని, వాటికి రక్షణ కల్పిస్తూ రాజ్యాంగంలో చేర్చిన ఆర్టికల్

15(5) సమర్థనీయమేనని పేర్కొంది.

ఎం.సి. మెహతా Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసు: (1997)

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, ఆర్టికల్ 39(F), ఆర్టికల్ 45లోని అంశాలను పరిగణనలోకి తీసుకుని బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మార్గదర్శకాలను జారీచేస్తూ, బాలకార్మిక వ్యవస్థ నిషేధం తప్పనిసరి అని పేర్కొంది.

సిద్ధాస్ Vs యూనియన్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ కేసు: (1996)

¤ ఈ కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిస్తూ, ఆర్టికల్ 39(A) ప్రకారం సమన్యాయాన్ని, ఉచిత న్యాయసహాయాన్ని పేదలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంటూ, ఆర్టికల్ 21 కింద ఉచిత న్యాయసహాయం ప్రాథమిక హక్కుగా ప్రకటించింది.

రణధీర్‌సింగ్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు: (1982)

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, ఆర్టికల్స్ 14, 16 ప్రకరణలను అనుసరించి, "సమాన పనికి సమాన వేతనాన్ని ప్రాథమిక" హక్కుగా గుర్తించింది. దీని ద్వారా ఆదేశిక సూత్రాల్లోని ఆర్టికల్ 39(D) సాకారమైంది.

డి.కె. యాదవ్ Vs జె.ఎం.ఎ. ఇండస్ట్రీస్ కేసు: (1993)

¤ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, ఆర్టికల్ 39(A) ప్రకారం పౌరులకు తగిన జీవనోపాధిని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ, జీవనోపాధి హక్కును ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో అంతర్భాగంగా పేర్కొంది.

## ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాలు మధ్య వ్యత్యాసాలు

| ప్రాథమిక హక్కులు | ఆదేశిక సూత్రాలు |
|---|---|
| ¤ వీటిని అమెరికా రాజ్యాంగంనుంచి గ్రహించారు. | ¤ వీటిని ఐర్లాండ్ రాజ్యాంగంనుంచి గ్రహించారు. |
| ¤ వీటికి న్యాయస్థానాల రక్షణఉంది. | ¤ వీటికి న్యాయస్థానాల రక్షణలేదు. |

| | |
|---|---|
| ¤ రాజ్యాంగంలోని 3వ భాగంలోఆర్టికల్స్ 12 నుంచి 35 మధ్యవీటిని వివరించారు. | ¤ 4వ భాగంలో ఆర్టికల్స్ 36నుంచి 51 మధ్య వీటినివివరించారు. |
| ¤ ఇవి వ్యక్తి స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యం ఇస్తాయి. | ¤ ఇవి సమాజ సమష్టిప్రయోజనాలకు ప్రాధా న్యంఇస్తాయి. |
| ¤ వీటిని అమలు చేసే బాధ్యతన్యాయస్థానాల ది. | ¤ వీటిని అమలు చేసే బాధ్యతప్రభుత్వానిది. |
| ¤ ఇవి సర్వకాల, సర్వ వ్యవస్థల్లోఅందుబాటు లో ఉంటాయి. | ¤ ప్రభుత్వాల ఆర్థిక స్థోమతనుఅనుసరించి మాత్రమేఅందుబాటులో ఉంటాయి. |
| ¤ ఇవి రాజకీయ ప్రజాస్వామ్యాన్నిపెంపొందిస్తా యి. | ¤ ఆర్థిక, సామాజికప్రజాస్వామ్యాన్ని పెంపొం దిస్తాయి. |

| | |
|---|---|
| ¤ వీటి అమలు కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగాచ ట్టాలు చేయాల్సిన అవసరం లేదు. | ¤ వీటిని అమలు చేయాలంటే ప్రభుత్వా లు తప్పనిసరిగా చట్టాలు చేయాలి. |
| ¤ ఇవి నకారాత్మక దృక్పథం కలిగి ఉంటాయి.కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయకూడని పనులనుతెలి యజేస్తాయి. | ¤ ఇవి సకారాత్మక దృక్పథం కలిగి ఉంటా యి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిన పనులను తెలియజేస్తాయి. |
| ¤ జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో వీటిని సస్పెండ్ (తాత్కాలికంగా ఆపడం) చేయవచ్చు. | ¤ ఇవి ఎల్లప్పుడూ సుప్తచేతనావస్థలో ఉంటాయి. |
| ¤ రాజ్యాంగ లక్ష్యాలను సాధించడానికి ఇవి సాధ నాలుగా ఉంటాయి. | ¤ ఇవి రాజ్యాంగ లక్ష్యాలను తెలియజేస్తా యి. |

## ఆదేశిక సూత్రాలు - సమీక్ష

¤ ఇందిరాగాంధీ ప్రభుత్వం హయాంలో 1971లో 24వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాల అమలు కోసం రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని చట్టం చేసింది.

¤ 1973లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు 24వ రాజ్యాంగ సవరణను సమర్థించడం ద్వారా నిర్దేశిక నియమాల ప్రాధాన్యాన్ని గుర్తించింది.

¤ 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం నిర్దేశిక నియమాలకు ప్రాధాన్యాన్ని కల్పిస్తూ, వీటి అమలు కోసం రాజ్యాంగంలోని ఏ భాగాన్ని అయినా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని పేర్కొంది.

¤ 1980లో మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులకూ, ఆదేశిక సూత్రాలకూ మధ్య సమన్వయం కుదిర్చే ప్రయత్నం చేసింది. ఈ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు కింది అంశాలను వివరించింది.

1. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పరస్పరం విరుద్ధమైనవి కావు.
2. ఈ రెండూ భారత ప్రజాస్వామ్యానికి రథచక్రాల్లాంటివి.
3. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సంఘర్షణ మొదలైతే ప్రాథమిక హక్కులే ప్రాధాన్యాన్ని కలిగి ఉంటాయి.
4. ఆదేశిక సూత్రాలను అమలుపరిచే సందర్భంలో ఆర్టికల్ 39(B), ఆర్టికల్ 39(C)లను అమలుపరచడం కోసం చేసే చట్టాలకు మాత్రమే న్యాయ సంరక్షణ ఉంటుంది.
5. ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కులకు అనుబంధంగా ఉంటాయి.

SmartPrep

For more information log on to http://SmartPrep.in